@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || మంగళవారం 06, ఆగస్ట్ 2024 || పేజీలు: 04

# సంక్షోభ బంగ్లా



## రాజీనామా చేసి దేశాన్ని వీడిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా



- ఢాకాలో నిరసనకారుల లాంగ్‌మార్చ్
- డిమాండ్‌కు తలొగ్గి రాజీనామా.. ప్రజల సంబరాలు
- సైన్యం చేతుల్లోకి దేశం.. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు
- హసీనా ఇల్లు, పార్లమెంట్‌ను ముట్టడించిన నిరసనకారులు
- ప్రస్తుతం భారత్‌కు చేరిన హసీనా..
- భారత్-బంగ్లా సరిహద్దులో భద్రత పెంపు, బలగాల మొహరింపు
- హసీనాకు రక్షణపై ప్రధాని మోడీ అత్యవసర భేటీ



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో పరిస్థితి అదుపుతప్పింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ చెలరేగిన హింస తీవ్రరూపం దాల్చింది. వేలాది మంది దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆందోళనకారులు ఆయుధాలను చేతపట్టి వాహనాలు, దుకాణాలు, కార్యాలయాలను ధ్వంసం, దగ్ధం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లపై అధికార పార్టీ నేతల నివాసాలు, కార్యాలయాలపై దాడులకు తెగబడుతున్నారు. ఆదివారం మొదలైన ఈ అల్లర్లు సోమవారం రెండో రోజు కొనసాగాయి. వేలాది మంది ఢాకాలో విధ్వంసం సృష్టించారు. జాతిపిత షేక్ ముజిబుర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. పీఎం అధికారిక నివాసం గణభబన్‌ను ముట్టడించారు. కొందరు నిరసనకారులు పీఎం నివాసంలోకి చొచ్చుకెళ్లారు. దీంతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా, ఆమె సోదరి షేక్ రెహానా బంగ్లాను వీడి సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లారు. మిగతా 2లో..



# రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు!

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం
- న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ
- ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణుల తోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయింది. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరపున కేసు వేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మిగతా 2లో..

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ భారీ విస్తరణ

## 10లక్షల చదరపు అడుగుల్లో నూతన క్యాంపస్



- మరో 15వేల మందికి ఉద్యోగావకాశాలు
- న్యూజెర్సీ కార్యాలయంలో సీఈఓతో సీఎం భేటీ
- తెలంగాణలో వాల్స్ కర్రా రూ.839 కోట్ల పెట్టుబడులు
- సీఎం సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం
- రేవంత్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:

ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా 10లక్షల మిగతా 2లో..





# మాజీ సీఎం కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

- డిజైన్ల మార్పు, నాణ్యత లోపాలే మేడిగడ్డ కుంగుబాటుకు కారణమంటూ పిటిషన్ దాఖలు
- సెప్టెంబర్ 5న కేసీఆర్ సహ హరీష్‌రావు వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశం

2

# కృష్ణమ్మ పరవళ్లు

## సాగర్‌లో 17 గేట్లు ఎత్తిన అధికారులు

నాగార్జునసాగర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:

ఎగువన వర్షాల నేపథ్యంలో వరద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పూర్తిగా నిండడానికి వస్తుంది. ఉదయం 10:57 గంటలకు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సీఈ నాగేశ్వరరావు ఈఈ మల్లికార్జున రావు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తినారు. ఎగువ నుండి వస్తున్న వరద పట్టి మిగతా 2లో..



# పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాలా సాయం

- మధిర ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన
- వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:

యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర మిగతా 2లో..



# సంక్షోభ బంగ్లా!



**ఢాకా, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:**
**పొరుగు దేశం బంగ్లాదేశ్ పరిస్థితి అదుపుతప్పింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ చెలరేగిన హింస తీవ్రరూపం దాల్చింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆందోళనకారులు ఆయుధాలను చేతపట్టి వాహనాలు, దుకాణాలు, కార్యాలయాలను ధ్వంసం, దగ్ధం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లపై అధికార పార్టీ నేతల నివాసాలు, కార్యాలయాలపై కూడా దాడులకు తెగబడుతున్నారు. ఆదివారం మొదలైన ఈ అల్లర్లు సోమవారం రెండో రోజు కూడా కొనసాగాయి. ఇవాళ వేలాది మంది నిరసనకారులు రాజధాని ఢాకాలో విధ్వంసం సృష్టించారు. జాతిపిత షేక్ ముజిబుర్ విగ్రహాన్ని ధ్వసం చేశారు. ఇక ఢాకాలోని పీఎం అధికారిక నివాసం గణభబన్‌ను ముట్టడించారు. కొందరు నిరసనకారులు పీఎం నివాసంలోకి చొచ్చుకెళ్లారు. దీంతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా, ఆమె సోదరి షేక్ రెహానా బంగ్లాను వీడి సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లినట్లు తెలుస్తోంది.**

**భారత్‌లో అడుగుపెట్టిన హసీనా!:** మరోవైపు నిరసనకారులు ఢాకాలోని తన అధికారిక నివాసాన్ని చుట్టుముట్టిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ విడిచి వెళ్లిపోయారు. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో బంగ్లాదేశ్ సైనిక హెలికాప్టర్‌లో తన అధికారిక నివాసం 'బంగాభబన్' నుంచి బయలుదేరి వెళ్లారు. చెల్లెలు షేక్ రెహానాతో కలిసి సురక్షితమైన ప్రదేశానికి వెళ్లారని బంగ్లాదేశ్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కాగా షేక్ హసీనా భారతదేశంలోని త్రిపుర రాజధాని అగర్తలాకు వస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.

**భారత్-బంగ్లా సరిహద్దు భద్రత పెంపు..:** షేక్ హసీనా భారత్‌కు వచ్చిన నేపథ్యంలో భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో హై అలర్ట్ ప్రకటించారు. కూచ్‌బెహార్, పెట్రాపోల్ సరిహద్దుల్లో భద్రతను పెంచారు. సరిహద్దుల్లో బలగాలను బీఎస్‌ఎఫ్ అప్రమత్తం చేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో ఈ మేరకు బీఎస్‌ఎఫ్ ఈ చర్యలు తీసుకుంది.

**బంగ్లాదేశ్‌లో సైనిక పాలన విధింపు..:** బంగ్లాదేశ్‌లో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారనే కథనాల నేపథ్యంలో ఆ దేశ ఆర్మీ ఛీఫ్ కీలక ప్రకటన చేశారు. దేశంలో సైనిక పాలన విధిస్తున్నట్టు తెలిపారు. దేశంలో శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని పార్టీలతో చర్చించి ఆందోళనలను అదుపులోకి తీసుకొస్తామని వివరించారు. భద్రత కోసం ప్రధానమంత్రి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారని, దేశంలో శాంతిని నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. ప్రజలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ ఛీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు.

**భారత్ చేరుకున్న హసీనా:** బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా దేశం విడిచిపెట్టి భారత్ చేరుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ అజిత్ దోవల్, భారత మిలటరీ సీనియర్ అధికారులు భేటీ అయ్యారు. హిండన్ ఎయిర్ బేస్‌లో ఉన్న ఆమెకు రక్షణ కల్పించే విషయమై ఆమెతో మాట్లాడారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, భారత నిఘా ఏజెన్సీ సంస్థలు ఆమెను హిండన్ ఎయిర్ బేస్ నుంచి మరింత సురక్షిత ప్రాంతానికి తరలించాలని నిర్ణయించాయి. షేక్ హసీనా ఆశ్రయం కోరుతూ భారత్‌కు రావడంతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ప్రధాని మోదీని కలిశారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులను ప్రధానికి ఆయన వివరించారు. అయితే.. షేక్ హసీనాను భారత ప్రధాని మోదీ కలిసి మాట్లాడతారో, లేదో ప్రస్తుతానికైతే స్పష్టత లేదు. షేక్ హసీనా భారత్‌కు రావడంతో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాంగ మంత్రి జయశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ నివాసంలో షేక్ హసీనా భద్రతకు సంబంధించి కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్, అజిత్ దోవల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానితో పాటు ఉన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి సోమవారమే ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీకి వివరించారు. బంగ్లాదేశ్‌లోని అశాంతి భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో అస్థిరతకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో అస్థిరత భారత్‌లోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా హెచ్చరించారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించడానికి అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఇక బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్‌కు వెళ్లే అన్ని రైళ్లను రద్దు చేసినట్లు భారతీయ రైల్వే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత పరిస్థితులు ఉండటంతో అక్కడి భారతీయ జీవిత బీమా సంస్థ తమ కార్యాలయాలను మూసేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఆగస్టు 7 వరకు తమ కార్యాలయాలు మూసేస్తున్నట్లు వెల్లడించింది. కాగా.. బంగ్లా ప్రభుత్వం సోమవారం నుంచి ఆగస్టు 7 వరకు దేశవ్యాప్త కర్ఫ్యూ విధించిన విషయం తెలిసిందే. రాజీనామా అనంతరం భారత్‌కి వచ్చిన షేక్ హసీనాకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు తాత్కాలికంగా సహాయం, రక్షణ కల్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ షేక్ హసీనాకు పూర్తి స్థాయిలో ఇక్కడే ఆశ్రయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించినట్లు సమాచారం. నరేంద్ర మోదీ ప్రభుత్వం హసీనాకు రక్షణ కల్పించి, ఆశ్రయం ఇచ్చేందుకు సిద్ధంగా లేదని జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. దాంతో షేక్ హసీనా భారత్ నుంచి యూరప్ దేశాలకు వెళ్లున్నారట. ఆమె ఫిన్లాండ్ లేక స్విట్జర్లాండ్‌కి వెళ్తారని వార్తలు వెలువడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపు తప్పడంతో బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో మేఘాలయ నైట్ కర్ఫ్యూ విధించింది. యూకే నుంచి అనుమతి వచ్చాక భారత్ నుంచి షేక్ హసీనా అక్కడికి వెళ్లి తలదాచుకోనున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల వారసుల కోటా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అక్కడి విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ కోటాను పూర్తిగా రద్దు చేయాలనే డిమాండ్?తో విద్యార్థుల చేస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారి ఇప్పటివరకూ 300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దేశ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయిన పరిస్థితులొచ్చాయి. బంగ్లాదేశ్‌లో పాలన పూర్తిగా సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది.

**భారత్ అప్రమత్తం..:** బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో సైనిక పాలన ప్రకటించారు. విపక్ష పార్టీలతో సంప్రదించి దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మరి కాసేపట్లోనే అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌ను కలుసుకోనట్టు తెలిపారు. ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలని టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా జూన్ 23న వాకరుజ్జమాన్ (58) బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పాటు పదవీకాలంలో ఉంటారు. ఢంకాలో 1966లో ఆయన జన్మించారు. జనరల్ మహమ్మద్ ముస్తఫి జుర్ రెహ్మాన్ కుమార్తెను వివాహమాడారు. ముస్తఫిజుర్ రెహ్మాన్ 1997 నుంచి 2000 వరకూ ఆర్మీ చీఫ్‌గా పనిచేశారు. వాకరుజ్జమాన్ డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. నేషనల్ యూవర్శిటీ ఆఫ్ బంగ్లాదేశ్ పూర్వవిద్యార్థి కూడా. లండన్ కింగ్స్ కాలేజీ డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ చేశారు. దేశ ఆర్మీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టానికి ముందు ఆరు నెలలు చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా పనిచేశారు. మూడు దశాబ్దాల కెరీర్‌లో ఆ యన షేక్ హసీనాతో సన్నిహితంగా పనిచేశారు. పీఎంఓ కింద పని చేసే ఆర్మ్డ్ ఫోర్సెస్ డివిజన్‌కు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా కూడా ఉన్నా రు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ లో తీవ్ర అల్లర్లకు కారణమైంది. ఇప్పటికే ఆ దేశంలో వందల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందారు. ఆదివారం ఒక్క రోజే పోలీసులు జరిపిన కాల్పుల్లో 100మంది నిరసనకారులు చనిపోయారు. దీంతో ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. దేశం అట్టుడుకుతున్న వేళ.. సోమవా రం మధ్యాహ్నం ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా సమర్పిం చారు. అనంతరం రక్షణ నిమిత్తం ఆమె సీ-130 మిలటరీ విమానం లో భారత్‌కి పయనమయ్యారు. ఇకపోతే బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో భారీ దోపిడీ జరిగింది. గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల వేళ ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది నిరసన కారులు ప్రధాని ఇంటిని ముట్టడించారు. ప్రధాన ద్వారం గేట్లు దూకి వందల మంది ప్రధాని నివాసపు కాంపౌండ్ లోకి ప్రవేశించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఇంట్లోకి చొరబడి లోపల మొత్తం లూటీ చేశారు. ఎన్నో రకాల వస్తువులను ఎత్తుకెళ్లారు. విలువైన ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ప్రధాని నివాసంలో ఉన్న చికెన్, చేపలు, కూరగాయలను కూడా వదలకుండా మొత్తం ఎత్తుకుపోయారు. చాలా మంది విలువైన వస్తువులు తీసుకెళ్తున్నట్లుగా వీడియోలు వైరల్ అయ్యాయి. కాగా పొరుగుదేశంలో ఉద్రికత్తల నడుమ భారత్ కూడా అప్రమత్తం అయింది. షేక్ హసీనా భారత్‌కి వస్తున్నారని తెలుసుకున్న నిరసనకారులు మన దేశంలోకి ప్రవేశించే ప్రమాదం ఉండటంతో భారత్- బంగ్లా సరిహద్దులో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. దాదాపు 4,096 కిలోమీటర్ల మేర ఉన్న భారత్-బంగ్లా సరిహద్దులో అదనపు బలగాలను వెంటనే మోహరించాలని బీఎస్‌ఎఫ్ అధికారులను ఆదేశించింది. అందరూ కమాండర్లు బార్డర్లోనే ఉండాలని సూచించింది. బంగ్లాదేశ్‌లో హింస పెచ్చుమీరుతున్న వేళ, సైన్యం ప్రభుత్వ బాధ్యతలు చేపట్టడంతో నిరసనకారులు భారత్‌లోకి వచ్చే అవకాశం ఉందని అందుకే ఈ చర్యలు చేపట్టినట్లు బీఎస్‌ఎఫ్ తెలిపింది. ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేందుకు సైన్యం సిద్ధంగా ఉందని బీఎస్‌ఎఫ్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో కూచ్‌బెహార్, పెట్రాపోల్ సరిహద్దుల్లో భద్రత భారీగా పెంచారు. పరిస్థితులను సమీక్షించేందుకు బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ ఛౌదరి పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు చేరుకున్నారు. ఓ వైపు బంగ్లా దేశ్‌లో నిరసనలు జరుగుతుండగా.. ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల వ్యవహారం చర్చనీయాంశం అయింది. ఉద్యోగులంతా తమ జేబులకు నల్లటి వస్త్రాలను చుట్టుకుని ఆఫీసులకు వచ్చారు. అయితే ఇది బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికా లేదా నిరసనలకు మద్దతు తెలపడానికా అనేది స్పష్టంగా తెలియరాలేదు.

# పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాలా సాయం

(మొదటి పేజీ తరువాయి..)

నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తాం. ఇండస్ట్రియల్ పార్కుకు రూ.44కోట్లు కేటాయించాం. విద్య, వ్యవసాయక, పారిశ్రామిక కేంద్రంగా మధిరను నిలుపుతాం. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్రాభివృద్ధి సాధించాలి. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పిస్తాని.. అందుకు తగ్గ వసతులు కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన వారికి ఉండదని.. అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో పునాది పడిందన్నారు. ఎప్పుడూ వ్యవసాయం అని ఒకే రంగంపై ఆధారపడితే క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ఇబ్బందులు పడతామని... వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాగా చదువుకున్న వారు ఉన్నారని.. అందరికీ ఉద్యోగాలు రావని.. గ్రామాల్లో ఉన్నవారు



పరిశ్రమల వైపు మళ్ళితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు మంచిదని తెలిపారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు సమాజంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు మరింత ముందుకు వెళ్లేందుకు బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం దశాబ్దాల కల అన్నారు. 55 ఎకరాల్లో నిర్మించనున్న పార్కుకు 44 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. మధిర పార్కు పనులకు వెంటనే టెండర్లు పిలిచి వేగంగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత పరిశ్రమల వైపు వచ్చేందుకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.మధిర ఇండస్ట్రియల్ పార్కును అనుసంధానించేందుకు రెండు వైపులా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి యువత ఈ పారిశ్రామిక ప్రాంతాన్ని సందర్శించేలా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో తక్కువ ధరలకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయిస్తామని.. కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలను ప్రోత్సహించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి మధిర సమీపంలో ఉందని.. విజయవాడ-నాగపూర్, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేలు మధిర నియోజకవర్గం మీదుగా వెళుతున్నాయని.. ఇవి అభివృద్ధికి మూల స్తంభాలుగా పనిచేస్తాయని తెలిపారు. మధిర పట్టణం విస్తరణకు కావలసిన బైపాస్ రోడ్లు నిర్మిస్తామని.. చదువుల కోసం, ఉపాధి కోసం మధుర నుంచి ఖమ్మం, హైదరాబాద్, అమెరికాలో స్థిరపడుతున్నారు ఇక్కడ సమగ్ర అభివృద్ధిని అందిస్తే వారంతా ఇక్కడే స్థిరపడతారని పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ వద్ద ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించి పరిశ్రమలు స్థాపించేందుకు వచ్చే వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం.. సమాచారం అందించడం వంటి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఎప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పైన అర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. ÷ూజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

దశల వారీగా మొత్తం 16 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని సీఈ నాగేశ్వరరావు తెలియజేశారు. భారీ వర్షాలకు తోడు ఎగువన కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాజెక్టులు పొంగి పారుతుండడంతో నాగార్జునసాగర్ డ్యామ్ కు భారీ వరద పోటెత్తడం జరుగుతుంది. సంవత్సరంలో ఆగస్టులో ఈసారి కూడా ఆగస్టులోనే నాగార్జున సాగర్ డ్యామ్ గరిష్ట నీటి మట్టానికి చేరుకోవడంతో గేట్లు తెరచుకున్నాయి. ఎగువన శ్రీశైలం డ్యామ్ వద్ద అన్ని గేట్లు ఎత్తేసి నాలుగు లక్షలకు పైగా వరద దిగువనకు వదులుతున్నారు. దీంతో ఈ వరద వేగంగా సాగర్‌కు చేరుకుంటోంది. శ్రీశైలానికి ఎగువ నుంచి 4,00,491 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో 590 అడుగులకు గాను 583 అడుగుల నీరు ప్రస్తుతం చేరింది. సాగర్ యొక్క మొత్తం టిఎంసిలో 312 గాను 290 టీఎంసీలు నీళ్లు ఉన్నాయి గేట్ల ద్వారా43 వేల 986 క్యూసెక్కుల నీరు దిగువనకు విడుదల చేశారు.మొత్తానికి ఇన్ ఎ÷-లో 3 లక్షల 23 వేల 331 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది. ఔట్ ఎ÷-లో లక్షా 63 వలే 220 క్యూసెక్కులు. కుడి ఎడమ కాలువల ద్వారా మొత్తానికి ఔట్ ఎ÷-లో 83 వేల 549 క్యూసెక్కుల వరద వచ్చే చేరుతుంది. ప్రవాహానికి అనుగుణంగా దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. వరద పెరిగే కొద్దీ మరికొన్ని గేట్లు కూడా ఎత్తి విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు..

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ భారీ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి..)

చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్‌ను స్థాపించనుంది. అమె రికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పం దానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైద రాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్‌లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందిం చేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్‌లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ట÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

**భూపాలపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావుకి బిగ్ షాక్ తగిలింది. డిజైన్ల మార్పు, నాణ్యత లోపాలే మేడిగడ్డ కుంగుబాటుకు కారణమంటూ ఆరోపిస్తూ దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణలో కేసీఆర్‌కు భూపాలపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. మరో ఆరుగురికి కూడా నోటీసులు జారీ చేసింది. కాగా మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంపై రాజలింగంమూర్తి అనే సామాజిక కార్యకర్త ఈ పిటిషన్ దాఖలు చేశారు. డిజైన్లు మార్చడం, నాణ్యత లోపాల కారణంగానే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందంటూ పిటిషన్‌లో రాజలింగం మూర్తి ఆరోపించారు. కాగా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీ అంతర్ రాష్ట్ర వంతెన కుంగిన విషయం తెలిసిందే. బ్యారేజీ బీ-బ్లాక్‌లో 19, 20, 21వ పిల్లర్ల మధ్య ఉన్న వంతెన సుమారు 30 మీటర్ల పొడవున.. ఒక ఫీటు వరకు కిందికి కుంగింది. రాత్రివేళ వంతెన కుంగిపోయిన విషయాన్ని మహారాష్ట్ర వెళ్లే ప్రయాణికులు గుర్తించి బయటకు చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే జరిగిందంటూ విపక్షాలు అప్పట్లో మండిపడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ప్రభుత్వం మారడం.. బ్యారేజీని పరిశీలించడం అన్ని జరిగాయి. ఇటీవలే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ప్రాజెక్టును సందర్శించారు.

# భవనంపై నుంచి పడి పోలీస్ మృతి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 05:** ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి హెడ్ కానిస్టేబుల్ మృతిచెందారు. ఈ ఘటన కూకట్‌పల్లిలోని దేవినగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూమ్‌లో సీఐగా పనిచేస్తున్న శేఖర్ పుట్టినరోజు వేడుకకు హెడ్ కానిస్టేబుల్ దేవిడ్ సహా 30 మంది స్నేహితులు వెళ్లారు. ఆదివారం రాత్రి బర్త్‌డే పార్టీలో డిన్నర్ చేస్తున్న సమయంలో దేవిడ్ మూడో అంతస్తు నుంచి కిందికి పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో ఘటనాస్థలంలోనే ఆయన మృతిచెందారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు 194 బీఎన్ఎస్ఎస్ కింద కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

- స్కిల్ వర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్య శిక్షణ
- హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- ప్రవాసాంధ్రులతో ముఖాముఖిలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల వేటలో భాగంగా ప్రస్తుతంఅమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి.. న్యూజెర్సీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆయన రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం గత వారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఇకపోతే హైదరాబాద్‌ను ప్రపంచం లోనే అగ్రగామి నగరంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..'అని అన్నారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగిందని, గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారనని, వచ్చినా నిలబడదని అన్నారని సీఎం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. వాళ్లకు ఇప్పటికే బుద్ధి చెప్పామని, అబద్ధాల కోరుల మాటలు తప్పని నిరూపిద్దామని , హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలుపుదామని సీఎం పిలుపునిచ్చారు. ప్రవాసులు తమ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని, ఇకపై తెలంగాణకు సేవలు అందించాలని కోరారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్‌తో పాటు, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను



తీర్చిదిద్దనున్నామన్నారు. ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నేరుగా ఎసి బస్సు

## హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

శ్రీశైలం, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

హైదరాబాద్ నుంచి శ్రీశైలం దేవస్థానానికి ప్రతి రోజూ ఒక ఏసీ బస్సును నడిపించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని సోమవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భం గా తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రతి మండలం నుంచి జిల్లాకేంద్రానికి ఓ ఏసీ బస్సును నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అవసరమైతే మండల కేంద్రం నుంచి స్థానికుల అవసరాలుంటే హైదరాబాద్‌కు ఏసీ బస్సును వేయనున్నట్లు తెలిపారు. హామీ ఇచ్చిన విధంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ.లక్ష వరకు రుణమాఫీ చేశామని.. ప్రస్తుతం రూ.1.50లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. త్వరలోనే రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులుగా ఉన్నారని.. వారిపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేసుకుంటామని పొన్నం పేర్కొన్నారు.

# రుణమాఫీలో కాంగ్రెస్ దొంగ లెక్కలు

- 45లక్షల మంది రైతులకు గాను 16లక్షలకే మాఫీ
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

లక్షలోపు రుణం ఉన్న రైతులు గత ప్రభుత్వ హయాంలో 39 లక్షల మంది ఉంటే, ఆ సంఖ్య ఇప్పటికీ పెరిగి 45 లక్షలు అయింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి, రెండు విడతల్లో కలిపి కేవలం 16 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసింది మరి మిగతా రైతుల రుణమాఫీ సంగతి ఏంటి..? అని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. తెలంగాన రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువు తెలంగాణ వ్యవసాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు, కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గట్టెక్కించా రని తెలిపారు. వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతులు గుండె మీద చేయి వేసుకుని నిద్రపోయే పరిస్థితిని నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. సహజ వనరులైన భూములను, వాటికి అవసరమైన జలాలు, కరెంట్, పెట్టుబడి వంటి సంపూర్ణ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వ్యవసాయాన్ని కీర్తించాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా తెలంగాణ వ్యవసాయం గొప్పగా ఉందని ప్రశంసించారు. నేను కలల కన్నట్లు తెలంగాణ వ్యవసాయం ఉందని స్వామినాథన్ అన్నారని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు.. చేశారని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి సాహసం చేసి.. వ్యవసాయాన్ని గట్టెక్కిస్తే వారే పది మందికి ఉపాధి కల్పిస్తారనే మదనపడి తన మేధస్సును కరిగించి తెలంగాణ వ్యవసాయాన్ని బాగు చేశారు కేసీఆర్. అందులో భాగంగానే కేసీఆర్ రైతుల రుణాలను మాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారు. 39 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశాం. మిగిలిన వారికి ఎన్నికల తర్వాత చేస్తామన్నాం కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ రైతాంగానికి ఎన్నికలు, ఓట్ల కోసం హోల్ సేల్ అబద్దాలు చెప్పింది కాంగ్రెస్ పార్టీ. వారి మేనిఫెస్టోలో కూడా 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9నాడు చేసి తీరుతామని చెప్పారు. అవసరమైతే రైతులు రుణాలు అర్జంట్‌గా తెచ్చుకోండని నేటి సీఎం రేవంత్ రెడ్డి నాడు చెప్పారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు అని ప్రకటించారు. ఃాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9న రుణాలు మాఫీ చేస్తామని చెప్పి.. జులై నెలలో కేవలం 6 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రైతుబీమా వచ్చిన తర్వాత సమిష్టిగా ఉండే కుటుంబాల్లో భూములు పంచుకుని వ్యవసాయం చేశారు. తెలంగాణ సర్కార్ దిగిపోయే నాటికి రైతుబంధు ఖాతాలు 69 లక్షల పైచిలుకు ఉంటే రుణాల తీసుకున్న సంఖ్య 60 లక్షల పైచిలుకు ఉంది. మరి ఈ 60 లక్షల పైచిలుకు రుణాలు పొంది ఉన్న రైతుల్లో 5 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య ఎక్కువ. తొంభై రెండున్న శాతం భూమి 5 ఎకరాల్లోపు ఉన్న రైతుల చేతుల్లో ఉంది. అటువంటప్పుడు లక్ష లోపు రుణం కలిగిన ఉన్న రైతుల సంఖ్య 39 లక్షలు ఉంటే.. ఇప్పుడు అది 40 నుంచి 45 లక్షల మధ్యలో ఉండాలి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడుతలో 11 లక్షలు, రెండో విడుతలో 5 లక్షల మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసింది. మరి మిగతా రైతులు ఎటు పోయారు..? రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్యను జిల్లాలవారీగా ఎందుకు ఇవ్వడం లేదు. ఎందుక గోప్యంగా ఉంచుతున్నారు. మొదటి, రెండో విడుత కలిపి మీరు ఇచ్చినటువంటి డబ్బు రూ. 12 వేల కోట్ల చిల్లర మాత్రమే. మీరు చేసిన ఘనకార్యం ఏందన్నట్టు..? అని నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ

- వాట్సాప్ నంబర్ కేటాయించిన బిఆర్ఎస్
- రుణమాఫీ కాని వారు వివరాలు తెలపండి
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయించింది. లక్ష కానీ, లక్షన్నరలోపు కానీ బ్యాంకులో రుణం తీసుకొని ఉండి, మీకు రుణమాఫీ జరగకపోతే ఈ 8374852619 వాట్సప్ నంబర్‌కి మీ వివరాలు పంపాలని మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. మా తెలంగాణ భవన్‌లో ఇద్దరు వ్యక్తులను ఈ సమస్య మీదనే నియమించాం అని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ పేర పట్టాదార్ పాస్ బుక్ కలిగి ఉండి, అదే పాస్ బుక్ మీద రుణం పొంది ఉండి, లక్ష కానీ, లక్షన్నర లోపు కానీ.. మాఫీ కాకపోతే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు ఆ వివరాలు పంపొచ్చు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఏ సర్వే నంబర్ మీద రుణం పొందారు.. ఏ గ్రామం, ఏ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు అనే వివరాలతో ఇతర విషయాలను 8374852619 అనే నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. వివరాలతో మీ రిమార్క్స్ కూడా రాయండి. రుణమాఫీ ఎందుకు కాలేదు.. అధికారులు ఏమన్నారు..? వంటి వివరాలు రాసి పంపించండి అని నిరంజన్ రెడ్డి కోరారు. ఈ వివరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి మాట్లాడుతాం. చర్చకు పెడుతాం. ప్రభుత్వం ఏం చెబుతదో ఆ వివరాలన్నింటిని సమాజానికి చెబుతాం. ప్రత్యక్షంగా మాటలు అవసరం లేదు.. ఎంత మందికి వచ్చాయి.. ఎంత మందికి రాలేదో తెలుసుకుందాం. రుణమాఫీ కాని వారికి కూడా వచ్చినట్లు చెబుతూ రైతులను, ప్రజలను మోసం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ సర్కార్ దుర్మార్గాన్ని ఎండగడుదాం. 2 లక్షల లోపు రుణాలను ఆగస్టు 15 నాటికి మాఫీ చేస్తామన్నారు. మరి రూపాయికి బదులు అమెరికా డాలర్లు తీసుకొచ్చి చేస్తారేమో చూద్దాం అని రేవంత్ సర్కార్‌పై నిరంజన్ రెడ్డి సెటైర్లు వేశారు.



# కేటీపీఎస్ టవర్ల కూల్చివేత

- కాలం చెల్లిన విద్యుత్తు కేంద్రాల
- తొలగింపులో భాగంగా చర్యలు
- 58 ఏళ్లనాటి నిర్మాణాలు నేలమట్టం
- కాలం చెల్లిన విద్యుత్తు కేంద్రాల తొలగింపులో భాగంగా జెన్‌కో చర్యలు
- 58 ఏళ్ల నాటి నిర్మాణాలు నేలమట్టం

పాల్వంచ, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

అవి 58 ఏళ్ల నాటి చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన గుర్తులు.. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి విద్యుత్తు వెలుగులు అందింది అక్కడి నుంచే.. తొలి తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకుంది అక్కడే.. 100 మీటర్లపైన పొడువుతో ఎంతో గంభీరంగా కనపడే పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కూలింగ్ టవర్లు క్షణాల్లో నేలమట్టమయ్యాయి. పాల్వంచ కేటీపీఎస్ కార్యకలాపాలు, నిర్వహణ (ఓ అండ్ ఎం) కూలింగ్ టవర్ల కూల్చివేత పనులు ఎట్టకేలకు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. కాలం చెల్లిన విద్యుత్తు కేంద్రాలను కూల్చేయాలని కేంద్రం ఆదేశాలివ్వడంతో.. కేటీపీఎస్ పాత ప్లాంట్‌ను తొలగించేందుకు జెన్‌కో యాజమాన్యం చర్యలు చేపట్టింది. 2020లోనే కర్మాగారాన్ని మూసేసింది. కర్మాగారంలోని తుక్కు సామగ్రిని తీసుకోని, కూల్చేందుకు ఓ ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు అప్పగించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ కంపెనీ.. సుమారు 30 మంది సిబ్బందితో పేలుడు పదార్థాలను ఉపయోగించి సాంకేతికత సాయంతో 8 భారీ కూలింగ్ టవర్లను క్షణాల్లో నేలమట్టం చేసింది. 1966లో ఏపీఎస్ఈబీ పాల్వంచలో విద్యుదుత్పత్తి కోసం కేటీపీఎస్ కర్మాగారాన్ని (ఏ, బీ, సీ యూనిట్లను) ప్రారంభించింది. మొత్తం 3 యూనిట్ల ద్వారా 720 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రారంభించింది. అప్పట్నుంచి నిరంతరాయంగా విద్యుదుత్పత్తి చేస్తూ పాల్వంచ కేటీపీఎస్ ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. ఖమ్మం, కొత్తగూడెం పేరు తెలియని రోజుల్లోనే పాల్వంచ పేరును కేటీపీఎస్ దేశానికి పరిచయం చేసింది. గత చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన కేటీపీఎస్ కూలింగ్ టవర్లను కూల్చడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# షాద్‌నగర్‌లో దళిత మహిళ కేసు..

## డిఐ సహా ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సునీత అనే దళిత మహిళలను హింసించిన కేసులో ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డితోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రంగస్వామి తన నివేదికను సీపీకి సమర్పించారు. నివేదిక ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిని సస్పెండ్ చేసినట్లు సీపీ వెల్లడించారు. షాద్‌నగర్ దళితవాడలో నివసించే నాగేందర్ తన ఇంట్లో 22.5 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు చోరీ అయ్యాయంటూ జులై 24న పట్టణ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ఎదురింట్లో భీమయ్య, సునీత (35) దంపతులు నివసిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులపై అనుమానంతో డీఐ రామిరెడ్డి 26వ తేదీన పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పడంతో ఇంటికి పంపేశారు. 30వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసులు మళ్లీ వచ్చి.. ఠాణాకు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టారని బాధిత మహిళ సునీత ఆరోపించారు.

# జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టి

- గతేడాది ఆరోగ్య బీమాపై రూ.8,263 కోట్ల వసూళ్లు
- లోక్‌సభకు వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్‌సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమా పాలసీ ప్రీమియంలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు చౌధరి చెప్పారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ?8,262.94 కోట్లు, 2022–23 ఆర్థిక సంవత్సరంలో 7,638 కోట్లు, 2021–22 ఆర్థిక సంవత్సరంలో 5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జీఎస్టీ రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నోట నీతి మాటలా?

- గతంలో ఓ నీతి..ఇప్పుడో నీతా
- ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ అద్దంకి దయాకర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడుతుందని.. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ చేతకానితనం వలనే ఆ పార్టీ ఎమ్మెల్యేలు పక్క పార్టీల వైపు చూస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేక పోతున్నారని, తప్పని పరిస్థితుల్లో వాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నామన్నారు. కాంగ్రెస్‌లోకి వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడడానికి కేటీఆర్ చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. రాజకీయాల్లో బీఆర్ఎస్ నీతిగా వ్యవహరించడంలేదన్నారు. బీఆర్ఎస్ సరైన పద్ధతులను పాటించడం లేదని అద్దంకి దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్‌కు చట్టం, న్యాయం ఎందుకు కనిపించలేదన్నారు. రాజకీయాల్లో అందరికీ ఒకటే న్యాయం ఉంటుందని, మీకో న్యాయం, ఇతరులకు మరో న్యాయం ఉండదని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టపరమైన అంశాలను కాంగ్రెస్ ధీటుగా ఎదుర్కొగలదని తెలిపారు. రాష్ట్రంలో ఈ రకమైన పరిస్థితులు రావడానికి ప్రధాన కారణం కేసీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు తెలంగాణలో మాత్రమే లేవని.. దేశంలో ఇదో పక్రియగా మారిపోయిందన్నారు. టీడీఎల్పీని, సీఎల్పీని బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నప్పుడు కేసీఆర్, కేటీఆర్‌కు సిగ్గు అనిపించలేదా అని అద్దంకి ప్రశ్నించారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయిపులపై మాట్లాడారు. తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, హరీశ్‌రావుతో కలిసి న్యాయకోవిదులతో సమావేశమయ్యారు. పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని కేటీఆర్ ప్రకటించారు. పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరగా.. ఒక ఎమ్మెల్యే తిరిగి సొంత గూటికి చేరుకున్నట్లే చేరి, మళ్లీ సిఎం రేవంత్‌ను కలిసి కాంగ్రెస్‌లోనే ఉంటానని అన్నారు. తమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండా వేరే పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కొంతమందిపై హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా 2/3వ వంతు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని సీఎల్పీని విలీనం చేసుకున్నారు. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు.

# డెత్ సెంటర్లుగా కోచింగ్ సెంటర్లు

- విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
- కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–ఆగస్ట్ 05:

దేశ రాజధాని ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది' అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

ఫోకస్ న్యూస్
మంగళవారం 06, ఆగస్ట్ 2024

# శరవేగంగా పుష్ప2 షూటింగ్

## అద్భుతంగా పతాక సన్నివేశాల చిత్రీకరణ






ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ తో కలిసి నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు రెట్టింపు చేశాయి. ఈక్రమంలోనే టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. రోజురోజు కు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే.. గత కొంతకాలంగా పుష్ప2 సినిమా విషయంలో జరుగుతున్న, వస్తున్న వార్తలకు ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడింది. సినిమా షూటింగ్ ఆగిపోయిందని, ఫహాద్‌తో ఏదో ఇష్యూ ఉందని, అల్లు అర్జున్ గడ్డం తీసివేసి ట్రిప్‌కు వెళ్లాడంటూ ఒకటికి రెండు వార్తలు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరిగాయి. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెడుతూ మూవీ టీం సాలీడ్ అప్డేట్ ఇచ్చింది. ఈ మేరకు ప్రస్తుతం సినిమాకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుందని, సినిమా పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నా రని, సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా ఉండబోతున్నాయని, రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూస్ బంప్స్ వచ్చేలా ఉంటాయన్నారు. డిసెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపోతే 'పుష్ప 2'. ఈ సినిమా గురించి నిర్మాత బన్నీ వాసు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పుష్ప మొదటి భాగం సూపర్ హిట్ అయిన తర్వాత సీక్వెల్లో చాలా మార్పులు చేసినట్లు చెప్పారు. 'సుకుమార్‌కు 'పుష్ప' ప్రత్యేకమైన చిత్రం. సీక్వెల్ తీయాలని నిర్ణయించుకున్నప్పుడు కథలో చాలా మార్పులు చేశారు. అందుకే షూటింగ్ ఆలస్యం అవుతోంది. ఈ ప్రభావం అల్లు అర్జున్ రానున్న చిత్రాలపై పడింది. ఆయన తర్వాత ప్రాజెక్ట్‌ల గురించి ఆగస్టులో ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎడిటింగ్ వర్క్ జరుగుతోంది. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దు' అని బన్నీ వాసు తెలిపారు. ఈ చిత్రం అనుకున్న సమయానికే వస్తుందని స్పష్టం చేశారు.

# రాజమౌళి సినిమాలో నటించట్లేదు: చియాన్..

దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో సినిమా రానున్న విషయం తెలిసిందే. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి దర్శకత్వంలో ఈ మూవీ వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్-ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు నటినటుల ఎంపిక జరుగుతుంది. ఇప్పటికే ఈ మూవీలో మళయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో పృథ్వీరాజ్‌ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో మరో స్టార్ హీరో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో తమిళ హీరో చియాన్ విక్రమ్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై విక్రమ్ స్పందించాడు. తాను ఈ సినిమాలో నటించడం లేదన్నారు. విక్రమ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం తంగలాన్. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా విక్రమ్ మీడియాతో మాట్లాడుతూ.. మహేశ్ ,రాజమౌళి కాంబోలో వస్తున్న సినిమాపై మేము ఇప్పటివరకు మాట్లాడలేదు. ఆ టాపిక్ కూడా రాలేదు అంటూ విక్రమ్ వెల్లడించాడు.



# రెబల్ స్టార్ సరసన మరోమారు త్రిష

వెండితెరపై కొన్ని జోడీలు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి వాటిలో ప్రభాస్- త్రిష జంట ఒకటి. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి వీరు స్క్రీన్‌పై మెరవనున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్- త్రిష కలిసి నటించిన 'వర్షం', 'బుజ్జిగాడు', 'పౌర్ణమి' సినిమాలు వినోదాన్ని పంచాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ 'స్పిరిట్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిషను ఎంపికచేయాలనే ఆలోచనలో ఉందట చిత్రబృందం. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కించనున్నారు. స్క్రిప్ట్‌కు సంబంధించిన ప్రాథమిక పనులు దాదాపు పూర్తయినట్లు దర్శకుడు సందీప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం వచ్చే ఏడాది వేసవి కానుకగా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక త్రిష తాజాగా 'బృంద' సిరీస్‌తో పలకరించిన సంగతి తెలిసిందే. చిరంజీవి సరసన 'విశ్వంభర'లోనూ కనిపించనున్నారు.




# ఎన్టీఆర్‌తో నటించాలనుంది: కీర్తి సురేష్





ఫిలింఫేర్ అవార్డు అందుకున్న జోష్‌లో ఉన్న హీరోయిన్ కీర్తి సురేశ్.. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. ఎన్టీఆర్‌తో కలిసి వర్క్ చేయాలనుందన్నారు. మొదటిసారి ఎన్టీఆర్ ను 'మహానటి' ఆడియో లాంచ్ ఈవెంట్‌లో చూశాను. ఆయనతో కలిసి వర్క్ చేయాలనుంది. తెరపై మా జంట బాగుంటుంది. 'మహానటి' హిట్ తర్వాత ఆయన మా టీమ్ అందరికీ పార్టీ ఇచ్చారు. చాలా మంచి వ్యక్తి. ఎనర్జిటిక్‌గా ఉంటారు అని తన మనసులో మాటను కీర్తి బయటపెట్టారు. ఇక ఫిలింఫేర్ ఈవెంట్‌లో మీడియాతో కీర్తి మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఒక్కరోజు అల్లు అర్జున్‌లా లైఫ్ లీడ్ చేయాలనుకుంటానని చెప్పారు. ఆయనకు ప్రజల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. ఆయనలా డ్యాన్స్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం కీర్తి సురేశ్ నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆమె ప్రధాన పాత్రలో సుమన్ కుమార్ తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం 'రఘుతాత'. ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. హిందీ రాని ఓ తమిళ అమ్మాయి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనే నేపథ్యంలో ఈ చిత్రం రానుంది. ఆగస్టు 15న ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

